## క్లుప్తంగా

### ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే భగత్


మంత్రి కేటీఆర్‌కు మొక్క అందజేస్తున్న భగత్

**హాలియా :** నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే భగత్ సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి విన్నవించారు. స్పందించిన మంత్రి కేటీఆర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే భగత్ పేర్కొన్నారు.

### సనాతన ధర్మాన్ని విమర్శించడం తగదు

**దేవరకొండ :** లక్షల ఏళ్ల నాటి సనాతన ధర్మాన్ని తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ విమర్శించడం తగదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని విమర్శిస్తూ కొన్ని రోజులుగా ఇష్టం వచ్చిన రీతిలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతున్నాడని ఇదే విధంగా విమర్శలకు పాల్పడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సనాతన ధర్మాన్ని విమర్శిస్తూ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

### నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

**మిర్యాలగూడ :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన అండర్ –17 బాలబాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం నుంచి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బాలాజీనాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న బాలురకు, 13న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9.30గంటలకు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో హాజరు కావాలన్నారు. క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు లంచ్ బాక్స్‌తో రావాలని సూచించారు.

### బీజేపీ దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడిగా సోములు

**మిర్యాలగూడ టౌన్ :** బీజేపీ దళిత మోర్చా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడిగా దైద సోములును నియమించారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేశ్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్‌లు పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని బీజేపీ కార్యాలయంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రమేశ్, రతన్‌సింగ్ నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు దొండపాటి వెంకట్‌రెడ్డి, దళితమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం, ఓబీసీ జిల్లా జిల్లా కార్యదర్శి బిక్షంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### 11మంది బైండోవర్

**త్రిపురారం :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పలువురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు త్రిపురారం ఎస్‌ఐ శోభన్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11మందిని త్రిపురారం తహసీల్దార్ ప్రమీలా ఎదుట బైండోవర్ చేశారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పకడ్బందీగా పాత నేరస్తులు, దొంగతనాలకు పాల్పడి పట్టుబడిన వారిపై ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌యూఐదే విజయం

**మిర్యాలగూడ :** ఈనెల 22న ఢిల్లీ యూనివర్సిటీలో నిర్వహించే ఎన్నికల్లో నాలుగు సీట్లలో ఎన్‌ఎస్‌యూఐ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రూపావత్ హరిప్రసాద్ అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల ప్రచారం కోసం సోమవారం ఢిల్లీకి తరలివెళ్తున్న సందర్భంగా ఆయన మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌లో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులు గమనిస్తున్నారని, ఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్‌ఎస్‌యూఐ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రాము, రాకేష్, ఉపేందర్, నరేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

### మోహన్‌సాయికి సన్మానం

**దేవరకొండ :** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన మోహన్‌సాయి ఇటీవల పోలాండ్‌లో అనలాగ్ మిషన్ అస్ట్రోనట్ శిక్షణను పూర్తి చేసుకొని అంతరిక్షయాత్రకు ఎంపికయ్యాడు. ఘట్‌కేసర్ ఎస్పీఆర్ పాఠశాలలో చదివిన మోహన్‌సాయి సోమవారం దేవరకొండ పట్టణంలోని ఎస్పీఆర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రావణ్, లింగం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వైద్యుల కృష్ణమూర్తి ఉన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లేవి !

- పలు గ్రామాలకు సక్రమంగా అందని తాగునీరు
- అలంకారప్రాయంగా ట్యాంకులు, నల్లాలు
- అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామాల్లో ప్రజల ఆవేదన


శాంతినగర్‌లో మంచి నీరు తోడుకునే సంపు


దేవునిగోపాలపురంలో తాగునీటి సమస్యపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భగత్

**మాడుగులపల్లి :** ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్న సర్కారు సంకల్పం కొందరు అధికారుల నిర్లక్ష్యం.. పాలకుల పర్యవేక్షణలోపం కారణంగా నెరవేరడం లేదు. మండలంలోని పలు గ్రామాలకు భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**శాంతినగర్‌లో మూడేళ్లుగా అందని నీరు**

ధర్మపురం గ్రామపరిధిలోని శాంతినగర్ ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఇక్కడ 700మంది జనాభా ఉండగా.. మిషన్ భగీరథ పథకంలో భాగంగా నాలుగేళ్ల క్రితమే ఇంటింటికీ నల్లాలు బిగించారు. కానీ నేటికీ తాగునీరు సరఫరా కావడం లేదు. దీంతో చేసేది లేక సంపు వద్దకే వెళ్లి మహిళలు తాగునీటిని తోడుకొని తెచ్చుకుంటున్నారు. ఇంటింటికీ నీటిని సరఫరా చేసేందుకు రూ.50 లక్షలకుపైగా వెచ్చించి 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్ హెడ్‌ట్యాంకును నిర్మించినా వినియోగంలోకి తేవడంలో అధికారులు విఫలమయ్యారు. సంపు నుంచి ఓవర్ హెడ్‌ట్యాంకులోకి రెండుసార్లు నీటిని నింపి ట్రయల్ రన్ నిర్వహించినా ఆ తరువాత ట్యాంకు నుంచి ఇంటింటికీ నల్లాల ద్వారా సరఫరా చేసిన దాఖలాలే లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తామని చెప్పి గతంలో ట్యాంకులకు ఉన్న పాత పైపులైన్ల కనెక్షన్లు తొలగించడంతో ప్రస్తుతం పంచాయతీ నీళ్లు కూడా సరఫరా లేక రెంటికీ చెడ్డ రేవడిలా తమ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎందుకీ సమస్య?**

ధర్మపురం గ్రామంలో ఉమ్మడి రాష్ట్రంలో రూరల్ వాటర్ సప్లయ్ పథకంలో భాగంగా నిర్మించిన రెండు సంపుల్లోకి నీటిని పంపి అక్కడి నుంచి మోటార్ల ద్వారా మిషన్ భగీరథ పథకంలో భాగంగా నిర్మించిన ఓవర్ హెడ్‌ట్యాంకులు నింపి వాటి నుంచి ఇంటింటికీ సరఫరా చేయాలన్నది ప్రణాళిక. కానీ శాంతినగర్‌లోని సంపులోకి నీరు సరఫరా అవుతున్నా అక్కడి నుంచి మోటార్ల ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకు నింపడం సాధ్యపడడం లేదు. సంపులోకి సరిపడా నీరు సరఫరా కాకపోవడంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతున్నట్లు తెలుస్తోంది. విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వివరణ కోరగా సంపు నుంచి నీటిని ఓవర్‌హెడ్ ట్యాంకులోని నింపేందుకు మోటార్ స్టార్టర్ మరమ్మతులకు గురైందని, కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని త్వరలో పరిష్కరిస్తామని చెబుతున్నారు.

**దేవునిగోపాలపురం, వెంకటేష్‌నగర్‌కు సరఫరా అంతంతే..**

గోపాలపురం ఆవాసం దేవునిగోపాలపురం, వెంకటేష్‌నగర్‌కు తాగునీటి సరఫరా మూడేండ్లుగా సక్రమంగా లేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని స్థానిక మహిళలు ఇటీవల 'మన ఊరు–మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా గామంలో పర్యటించిన ఎమ్మెల్యే భగత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను తెలుసుకున్నారు. వారం రోజుల్లోగా సమస్య పరిష్కరించి తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

**తాగునీరు సరఫరా కావడం లేదు**



మిషన్ భగీరథ పథకం ప్రారంభమైన నాటి నుంచి శాంతినగర్‌లో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. ఇంట్లో నల్లాలు ఉన్నా చుక్క నీరు రాకపోవడంతో సంపు దగ్గరికే వెళ్లి నీళ్లు తోడుకొని తెచ్చుకుంటున్నాం. అధికారులు వచ్చి అప్పుడప్పుడు హడావిడి చేస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదు. వానాకాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే వేసవి వస్తే ఇంకెలా ఉంటుందోనని భయంగా ఉంది.

– సింగారపు శ్రీను, శాంతినగర్ వాసి, ధర్మపురం

**ఫిల్టర్ నీళ్లు కొంటున్నాం**



మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో ఫిల్టర్ నీళ్లు కొనుక్కొని తాగుతున్నాం. ఇక్కడ ట్యాంకును నిర్మించినా ఇప్పటికీ వాడుకలోకి తేలేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో నల్లాలు నిరుపయోగంగా మారాయి. సర్కారు ఇంటింటికీ నీళ్లు ఇస్తున్నామని చెబుతున్నా మాకు మాత్రం ఎదురు చూపులు తప్పడం లేదు. అధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలి.

– మల్లికంటి లక్ష్మయ్య, శాంతినగర్ వాసి, ధర్మపురం

**నానా అవస్థలు పడ్డాం**



దేవునిగోపాలపురం, వెంకటేష్‌నగరం ప్రాంతవాసులకు మిషన్ భగీరథ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు నీటి సరఫరా లేదు. పథకంలో భాగంగా ట్యాంకు నిర్మించారు. కానీ నేటికి వినియోగంలోని తేలేదు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సంప్రదిస్తే గ్రిడ్‌లో సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. గ్రామస్తులను ఇబ్బందిని గుర్తించి జెడ్పీటీసీ నిధులతో బోరు వేయించాం. ప్రస్తుతం ఇదే నీటిని సరఫరా చేస్తున్నాం.

– బోద మణెమ్మ యాదయ్య, సర్పంచ్ గోపాలపురం

## విద్యార్థినులు చదువులో రాణించాలి

- డీఎస్పీ వెంకటగిరి


విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటగిరి

**మిర్యాలగూడ :** విద్యార్థినులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోని చదువులో రాణించాలని డీఎస్పీ వెంకటగిరి సూచించారు. సోమవారం పట్టణంలోని మీనా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఒరియంటేషన్ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ ఆత్మస్థైర్యంతో భవిష్యత్‌లో మంచి స్థానానికి చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్లను విజ్ఞానానికే ఉపయోగించుకోవాలే తప్పా అనవసరమైన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల సైబర్ దాడులకు గురయ్యే అవకాశం ఉన్నందున తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. విద్యార్థినులు అత్యవసర సమయాల్లో డయల్ 100కు కాల్ చేస్తే పోలీసులు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడు తప్పకుండా తమ తల్లిదండ్రులకు లైవ్ లొకేషన్ పంపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహమూద్, సీఐ నర్సింహారావు, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ అలీముద్దిన్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సంస్కరణలతో రాష్ట్రంలో సుపరిపాలన

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**పెద్దఅడిశర్లపల్లి :** సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలతో ప్రజలకు సుపరిపాలన అందుతుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పంచాయతీరాజ్ డివిజనల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నూతన జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలతో పరిపాలనా సౌలభ్యం ఏర్పడిందన్నారు. అనంతరం ఆయన పీఏసీఎస్ కార్యాలయంలో రుణమాఫీ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పంచాయతీ రాజ్ డీఈ రామచంద్రారెడ్డి, సర్పంచ్ సైదమ్మశ్రీనివాస్, శ్రీను, నర్సింహ, పరమేష్, అంజిరెడ్డి, శీలం శేఖర్‌రెడ్డి, చందూనాయక్, రంగారెడ్డి, మణిపాల్‌రెడ్డి, లచ్చిరెడ్డి, బన్సీలాల్ ఉన్నారు.

**కొండమల్లేపల్లి :** సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో బోనాల పండుగలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మె ల్యే రవీంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమావత్ దస్రూ నాయక్, నాయకులు మేకల శ్రీనివాస్‌యాదవ్, సురేష్, సాయి, రమావత్ తుల సిరామ్, వెంకటయ్య, కృష్ణ, దీప్లా, కృష్ణ, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ సురేష్, యాదాద్రి ఇన్ ఫ్రా ఎండి. ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్, రాణి, పాల్గొన్నారు.

**తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు**

**డిండి :** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లీ బోనాల పండుగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీలు రాధిక కృష్ణ, వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, తిరుతయ్య, ఖలీం, బాలయ్య, పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**మాడుగులపల్లి :** మండలంలోని గజలాపురం గ్రామంలో కన కదుర్గ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ కుక్కమూడి చామంతి సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, పాల్వాయి పిచ్చమ్మ, బారి కొండయ్య, పోలగాని సైదులు, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తయ్య, నాగాచారి, ఉపేందర్‌రెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు.. రైతులు సహకరించాలి


హాలియాలో మాట్లాడుతున్న ఏడీఏ రవీందర్

**హాలియా :** నాగార్జున సాగర్ డివిజన్ పరిధిలో యూరియా కొరత లేదని అందుకు రైతులు సహకరించాలని హాలియా ఏడీఏ రవీందర్ అన్నారు. సోమవారం హాలియా వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సంతోషితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హాలియా వ్యవసాయ డివిజన్ పరిధిలో గతేడాది వానాకాలం సీజన్‌లో రైతులు లక్షా 20వేల ఎకరాల్లో పత్తి, లక్షా 18వేల ఎకరాల్లో వరి సాగు చేశారన్నారు. ఈ సారి నాగార్జున సాగర్ జలాశయానికి ఎగువ నుంచి వరద రాకపోవడంతో ఆయకట్టుకు నీటి విడుదల చేయలేకపోవడంతో బోరుబావుల కింద చాలా మంది రైతులు వరి సేద్యం చేశారన్నారు. ఈ వానాకాలం సీజన్‌లో హాలియా డివిజన్ కింద లక్షా 3వేలకుపైగా ఎకరాల్లో రైతులు వరి సాగు చేయగా లక్షా 195 ఎకరాల్లో పత్తి సాగు, 2వేల ఎకరాల్లో కంది సాగవుతోందని తెలిపారు. ఆరు మండలాల్లో ఇప్పటి వరకు 6,525 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. ఈనెల10న జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమీక్షలో సమావేశంలో హాలియా డివిజన్‌కు యూరియా అధికగా కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అనుముల మండలంలోని కొత్తపల్లి సొసైటీకి రోజు 40 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చు


తిరుమలగిరి : కొంపల్లిలో యువతకు క్రికెట్ కిట్లను అందజేస్తున్న పాండురంగారెడ్డి

**తిరుమలగిరి(నాగార్జునసాగర్) :** క్రీడా పోటీలతో యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి, రంగుండ్ల, తెట్టకుంట, శ్రీరాంపల్లి, అల్వాల, తిరుమలగిరి గ్రామాల యువతకు ఆదివారం రాత్రి కొంపల్లిలో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను అందజేసి మాట్లాడారు. యువతను ప్రోత్సహించేందుకు తన ఫౌండేషన్ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జ్యోతిరామకృష్ణ నాయక్, నాయకులయ యాదయ్య, నర్సింహారెడ్డి, మట్టారెడ్డి, కరీం, జయంత్‌రెడ్డి, మధుసుధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


మిర్యాలగూడ టౌన్: ధర్నాకు మద్దతు తెలుపుతున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్


చింతపల్లిలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి


హాలియా : అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు మద్దతు తెలుపుతున్న అవుతా సైదులు


కొండమల్లేపల్లి : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

**మిర్యాలగూడ టౌన్ :** అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేపట్టారు. సోమవారం ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సమ్మెకు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలతో పాటు పలు అనుబంధ సంఘాలు కూడా మద్దతు తెలిపాయి. సీఐటీయూ రాష్ట్ర నేత డబ్బికార్ మల్లేశ్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మద్దతు తెలిపి సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏఐటీయూసీ కాంగ్రెస్ నాయకులు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడి టీచర్లు రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్.లక్ష్మీనారాయణతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, వెంకటయ్య, అంజలి, జ్యోతి, పద్మ, రాధిక, విజయలక్ష్మి, పరిపూర్ణ, పద్మావతి, రాధిక, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

**చింతపల్లి :** ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సుమతమ్మ, నల్లా వెంకటయ్య, శాంతకుమారి, సరిత, అంజలి, యాదమ్మ, రమణ, పద్మ, విజయ, శోభ పాల్గొన్నారు.

**అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలి**

**దేవరకొండ :** అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ సీడీపీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వనం రాధిక,అరుణ,జయమ్మ,నల్ల వెంకటయ్య, మమత, మణెమ్మ, ప్రభావతి,సుజాత, లావణ్య, మహిత ఉన్నారు.

**హాలియా :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు హాలియా పట్టణంలో చేస్తున్న సమ్మె శిబిరాన్ని సోమవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయపరమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మణెమ్మ, సుగుణమ్మ, యాదమ్మ, అచ్చమ్మ, శారద, సైదమ్మ, వెంకటమ్మ, రజిత, పద్మలత తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ


తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సరోజ

**పెద్దవూర :** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కె.సందీప్‌తో కలిసి తహసీల్దార్ ఎస్.సరోజ తనిఖీ సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో బయోమెట్రిక్ పరికరాల్లో నమోదైన యూరియా వివరాలు, దుకాణాల్లో ఉన్న స్టాక్‌ను పరిశీలించి మాట్లాడారు. యూరియా కొరతను సృష్టించవద్దని, ప్రస్తుతం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, శిర్సనగండ్ల, లింగంపల్లి గ్రామాల్లో యూరియాను ఎమ్మార్పీ ధరకే విక్రయిస్తున్నట్లు తెలిపారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఆర్‌ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## షాపులో అగ్ని ప్రమాదం

**నాగార్జునసాగర్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ బస్టాండ్ సమీపంలో గల దుర్గామల్లేశ్వరీ కిరాణా షాపులో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రూ.లక్ష మేర ఆస్తి నష్టం జరిగినట్లు సోమవారం షాపు యజమానురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందరెడ్డి, శరత్‌రెడ్డి షాపును సందర్శించి షాపు యజమానురాలిని ఓదార్చారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


మాట్లాడుతున్న జగన్‌లాల్ నాయక్

**డిండి :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ వైస్ చెర్మన్ జగన్‌లాల్ నాయక్ ధీమా వ్యక్తం చేసారు. సోమవారం మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ అతిథి గృహంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్, కేతావత్ భీల్యా నాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ హాజరై, ఆ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ సమన్వయ కర్త చారగొండ వెంకటేష్, మూడావత్ మల్లేష్‌నాయక్, పోల వెంకటేష్, పీర్‌మహ్మద్,కాశన్న పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

**పెద్దవూర :** రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పులిచర్ల గ్రామంలో 'మేరీ మాటీ. మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరిసైదమ్మనాగయ్య, నర్సింహా, నాయకులు వెంకటయ్య, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూర: మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**వేములపల్లి :** మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం భాస్కర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆ కుటంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు మల్లేష్‌గౌడ్, వెంకటయ్య, రాజగోపాల్‌రావు, మల్లయ్యయాదవ్, గోవింద్‌రెడ్డి, దైదా జాన్సన్, షేక్ జావిద్, శేఖర్ రెడ్డి, జడ రాములుయాదవ్, శంకర్, పాల్, జడ మట్టయ్య, నాగార్జున, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం


సాయుధ పోరాట వారోత్సవాల్లో పాల్గొన్న నేతలు

**డిండి :** ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద ఉన్న అమరులైన స్థూపాలకు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.వెంకటరమణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మైనోద్దిన్,జిల్లా సమితి సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, బొల్లే శైలేష్,విజయేందర్‌రెడ్డి,కేశవులు, రామస్వామి, లింగమయ్య, ఎంఏ.సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**పెద్దఅడిశర్లపల్లి :** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాయంలో 1998–1999 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు వారు నెమరు వేసుకున్నారు. అనంతరం వారికి పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, శ్రీధర్‌రావు, మధు, వెంకట్‌రెడ్డి, విద్యార్థులు సతీష్‌రెడ్డి, రవి, త్యాగరాజు, వెంకటేశ్వర్లు, శశిధర్ పాల్గొన్నారు.